HICON SERIES

CLASS 4 TERM-1

# తెలుగు భారతి

## LESSON 6






CLICK HERE TO ACTIVATE

**LESSON**
PART 2

# 6. శతక నీతులు



1. తలనుండు విషము ఫణికిని
వెలయంగా దోకనుండు వృశ్చికమునకున్
తలతోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషముగదరా సుమతీ !

అర్థాలు : ఫణి = పాము; వృశ్చికము = తేలు; ఖలుడు = దుర్మార్గుడు; నిలువెల్ల = శరీరమంతా;

భావము : తలయందు పామునకు, తోకయందు తేలునకును విషముండును. కాని దుర్మార్గునకు తల, తోక యను నియమములేక శరీరమంతటను విషముంటుంది.

2. చీమలు పెట్టిన పుట్టలు
పాముల కిరవైన యట్లు పామరుడు దగన్
హేమంబు గూడ బెట్టిన
భూమీశుల పాలజేరు భువిలో సుమతీ !

అర్థాలు : ఇరవైన యట్లు = నివాసమైన విధముగా; పామరుడు = మూర్ఖుడు; హేమంబు = బంగారము; కూడబెట్టు = పొదుపుచేయు; భూమీశుల = రాజుల; పాలజేరు (పాలన్ + చేరు) = వశమగును; భువి = భూమి;

భావము : చీమలు కష్టపడి పెట్టిన పుట్టలలో పాములు చేరును. అట్లే మూర్ఖుడు దాచిన బంగారము రాజుల పాలగును.

3. ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటి కా మాటలాడి యన్యుల మనముల్
నొప్పింపక తానొవ్వక
తప్పించుక తిరుగువాఁడు ధన్యుడు సుమతీ !

అర్థాలు : ఎయ్యది = ఏది; ప్రస్తుతము = అప్పటికి; అన్యులు = ఇతరులు; మనములు = మనస్సులు; తానొవ్వక = బాధ పడక; ధన్యుడు = కృతార్థుడు;

భావము : ఏ సమయమునకు ఏది తగినదో అప్పటికి ఆ మాటలనుపల్కి, ఇతరుల మనస్సులు నొప్పింపక, తాను బాధపడక, తప్పించుకొని నడచుకొనువాడే కృతార్థుడు.

4. భూమిలోన పుట్టు భూసారమెల్లను
తనువులోన పుట్టు తత్త్వమెల్ల
శ్రమములోన పుట్టు సర్వము తానౌను
విశ్వదాభిరామ వినురవేమ !

అర్థాలు : భూసారము = బలము; తనువు = శరీరము; తత్త్వము = సత్యం; శ్రమము = శ్రమ; సర్వము = అన్నియు;

భావము : సాగు చేయగా చేయగా భూసారంలో నుండి పంటలు పండుతాయి. సంఘర్షణలో నుండి సత్యం పుడుతుంది. అలాగే శ్రమలో నుండి అన్నీ పుడతాయి.

5. వేరు పురుగు చేరి వృక్షంబు చెరచును
చీడ పురుగు చేరి చెట్టు చెరచు
కుత్సితుండు చేరి గుణవంతు చెరచురా
విశ్వదాభిరామ వినురవేమ !

అర్థాలు : వృక్షంబు = చెట్టు; కుత్సితుండు = చెడ్డవాడు; చెరచు = చెడగొట్టు; గుణవంతుడు = మంచివాడు;

భావము : భూమిలోనున్న వేరు పురుగు మహావృక్షమును నాశనం చేస్తుంది. చెట్టుపై నున్న చీడ పురుగులు పంటను నాశనం చేస్తాయి. అలాగే ఒక చెడ్డవాడు సహవాసంచే మంచివాడిని చెడగొడతాడు.

6. చిత్తశుద్ధి గలిగి చేసిన పుణ్యంబు
కొంచమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱి వృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ !

అర్థాలు : చిత్తశుద్ధి = మంచి మనస్సు; పుణ్యం = మంచి పని; కొదువ = తక్కువ; మఱ్ఱి వృక్షం = మఱ్ఱి చెట్టు;

భావము : మంచి మనస్సుతో చేసిన కొద్దిపాటి పుణ్యకార్యమైనా తక్కువేమీ కాదు. ఎట్లనగా చిన్నదైన విత్తనము మహా వృక్షమైన మఱ్ఱిచెట్టుకు జన్మనిస్తుంది కదా !

## అభ్యాసము

I. క్రింది ఖాళీలను పూరించండి.

1. ______________________ నిలువెల్ల విషముగదరా సుమతీ !
2. తప్పించుక తిరుగువాడు ______________________ సుమతీ !
3. చీమలు పెట్టిన ______________________.
4. శ్రమములోన పుట్టు ______________________ తానౌను.
5. ______________________ చేరి గుణవంతు చెరచురా.

II ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు వ్రాయండి.

1. తేలుకు విషము ఎక్కడ ఉంటుంది ?
2. పాములు ఎక్కడ ఉంటాయి ?
3. దేని నుండి సత్యం పుడుతుంది ?
4. చీడ పురుగు ఏమి చేస్తుంది ?

III. సరైన సమాధానం గల అక్షరాన్ని బ్రాకెట్టులో వ్రాయండి.

1. పాముకు ఇక్కడ విషముంటుంది ? (      )

   (క) తల  (గ) తోక  (చ) శరీరమంతటా

2. చెడ్డవాడు ఎవరిని చెడగొడతాడు ? (      )

   (క) చెట్టును  (గ) మంచివాడిని  (చ) దుర్మార్గుడిని

3. పంటలు ఇక్కడ పండుతాయి ? (      )

   (క) కొండలు  (గ) పర్వతాలు  (చ) భూసారం

4. మూర్ఖుడు కూడబెట్టిన బంగారం ఎక్కడకు చేరుతుంది ? (      )

   (క) జైలుకు  (గ) రాజుల ఖజానాకు  (చ) ప్రజలకు

IV. బహువచనాలు వ్రాయండి.

1. ఫణి – ______________________
2. ఖలుడు – ______________________
3. పామరుడు – ______________________
4. భూమీశుడు – ______________________

V. వ్యతిరేకపదాలు వ్రాయండి.

1. విషము × ______________________
2. పామరుడు × ______________________
3. ప్రస్తుతం × ______________________
4. కుత్సితుండు × ______________________
5. పుణ్యం × ______________________
6. కొదువ × ______________________

VI. క్రింది పదాలతో సొంతవాక్యాలు వ్రాయండి.

1. ఖలుడు : ..........................................................................................

..........................................................................................

2. భూమీశులు: ..........................................................................................

..........................................................................................

3. భూసారము: ..........................................................................................

..........................................................................................

4. పుణ్యము : ..........................................................................................

..........................................................................................

VII. క్రింది పదాలకు పర్యాయపదాలు వ్రాయండి.

1. ఫణి = ______________________ , ______________________
2. ఖలుడు = ______________________ , ______________________
3. హేమం = ______________________ , ______________________
4. భువి = ______________________ , ______________________

VIII. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. దుర్మార్గునికి విషము ఎక్కడ ఉంటుంది ?
2. మూర్ఖుడు దాచిన ధనము రాజులపాలు ఎలా అవుతుంది ?
3. కుత్సితుండు గుణవంతుడిని ఎలా చెడగొడతాడు ?
4. మట్రి విత్తనాన్ని దేనితో పోల్చాడు ?

# వ్యాకరణము

**సర్వనామాలు :** పేర్లకు బదులుగా వాడే పదాలను సర్వనామాలు అంటారు.

ఉదా : అతడు, ఆమె, వారు, వీరు, అవి, ఇవి, ఇతడు, ఈమె మొదలైనవి.

I. 'కీలెరిగి వాత - వీలెరిగి మాట' అన్న సామెతకు కథను రాయండి.

